సాక్షి
డా. బి ఆర్ అంబేడ్కర్ కోనసీమ
ఆదివారం । 7 । మే । 2023



రూ.2 లక్షల విరాళం

సఖినేటిపల్లి: అంతర్వేది శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి తమ్మ రవీంద్రనాథ్, తమ్మ శ్రీనివాస్‌మూర్తి (గుంటూరు) రూ.లక్ష చొప్పున విరాళం అందజేశారు.



గుడులు, ఇళ్లే టార్గెట్

దేవాలయాలు, ఇళ్లే అతడి టార్గెట్.. తాళం వేసి ఉన్న ఇంటిని చూసి, ప్లాన్ వేశాడంటే చోరీ చేశాడన్నమాటే.. పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో ఏకంగా 23 చోరీ కేసుల్లో నిందితుడు. - 8లో▸

వైభవంగా సత్యదేవుని శ్రీపుష్పయాగం



వార్షిక దివ్యకల్యాణ మహోత్సవాల్లో చివరి రోజైన శనివారం రాత్రి సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్ల శ్రీపుష్పయాగం వైభవంగా జరిగింది. వార్షిక కల్యాణ మండపంలో జరిగిన ఈ ఉత్సవాన్ని వేలాదిగా భక్తులు తిలకించి, తన్మయులయ్యారు. - 8లో▸

న్యూస్‌రీల్

అమలాపురం డీఎస్పీగా అంబికా ప్రసాద్



అంబికా ప్రసాద్, డీఎస్పీ

అమలాపురం టౌన్: స్థానిక డీఎస్పీగా ఎం.అంబికా ప్రసాద్ నియమితులయ్యారు. కాకినాడ స్పెషల్ బ్రాంచి డీఎస్పీగా పని చేస్తున్న ఆయన ఇటీవలి బదిలీల్లో తొలుత రామచంద్రపురంలో నియమితులయ్యారు. అయితే కొద్ది రోజుల్లోనే అమలాపురం డీఎస్పీగా బదిలీ అయ్యారు. ఇప్పటి వరకూ ఇక్కడ డీఎస్పీగా పని చేసిన వై.మాధవరెడ్డి కృష్ణా జిల్లా మచిలీపట్నం బదిలీ అయిన విషయం తెలిసిందే. అమలాపురం డీఎస్పీగా ప్రకాశం జిల్లా మార్కాపురం డీఎస్పీ కిషోర్ కుమార్ తొలుత నియమితులైనప్పటికీ తాజా బదిలీల్లో ఆయన నియామకం రద్దయింది. తాజా బదిలీల్లో కిషోర్ కుమార్ తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఈస్ట్ డీఎస్పీగా నియమితులయ్యారు.

ఉమ్మడి జిల్లాతో సుదీర్ఘ అనుబంధం

అమలాపురం డీఎస్పీగా నియమితులైన అంబికా ప్రసాద్‌కు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాతో సుదీర్ఘ అనుబంధం ఉంది. ఇక్కడ పలు ప్రాంతాల్లో ఆయన పోలీసు అధికారిగా పని చేశారు. కృష్ణా జిల్లా కైకలూరుకు చెందిన అంబికా ప్రసాద్ 1991లో పోలీసు శాఖలో ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ముమ్మిడివరం, ఉప్పలగుప్తం, రాజోలులో ఎస్సైగా పని చేశారు. పదోన్నతి పొందాక రాజోలు సీఐగా కూడా నియమితులయ్యారు. ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు రాజమహేంద్రవరం అర్బన్ జిల్లాలో కూడా పలు హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా కేంద్రం కాకినాడలో స్పెషల్ బ్రాంచి డీఎస్పీగా పని చేశారు. కోనసీమలో పలుచోట్ల ఎస్సైగా, సీఐగా పని చేసిన అనుభవంతో డీఎస్పీగా సమర్థంగా పని చేయగలనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అమలాపురం డీఎస్పీగా వచ్చే బుధవారం ఆయన బాధ్యతలు తీసుకుంటారని తెలిసింది.

అప్పనపల్లిలో భక్తజన కోలాహలం



బాలబాలాజీ స్వామిని దర్శిస్తున్న భక్తులు

మామిడికుదురు: అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి సన్నిధికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయం కోలాహలంగా మారింది. పవిత్ర వైనతేయ గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి, శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు తీరిన స్వామివారిని దర్శించుకున్నారు. మొత్తం 3,269 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 2,795 మంది అన్న ప్రసాదం స్వీకరించారు. లడ్డూ ప్రసాదం, దర్శనం టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.1.85 లక్షలు, నిత్యాన్నదానం ట్రస్టుకు విరాళాలుగా రూ.68,308 కలిపి స్వామి వారికి రూ.2.54 లక్షల ఆదాయం సమకూరింది. దేవస్థానం ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఈఓ డి.శ్రీరామవరప్రసాదరావు తదితరులు భక్తుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.

13న జాతీయ లోక్ అదాలత్

కంబాలచెరువు (రాజమహేంద్రవరం సిటీ): జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థల ఆదేశానుసారం ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు గంధం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజమహేంద్రవరం, అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, ఆలమూరు, తుని, ముమ్మిడివరం, కొత్తపేట, ప్రత్తిపాడు, అనపర్తి, రంపచోడవరం, అడ్డతీగల కోర్టుల పరిధిలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న సివిల్ తగాదాలు, యాక్సిడెంట్ కేసులు, బ్యాంకు కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని సునీత తెలిపారు.

అదరగొట్టిన అమ్మాయిలు

- టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయి
- ఉత్తమ ఉత్తీర్ణత శాతం సాధించిన జిల్లా
- గత ఏడాదితో పోల్చితే మరింత మెరుగు
- రాష్ట్ర స్థాయిలో 13వ స్థానం

ప్రభుత్వ పాఠశాల అనగానే పెదవి విరుపు.. చాలీచాలని తరగతి గదులు.. శిథిలావస్థకు చేరుకున్న భవనాలు.. కనీస వసతులూ మృగ్యం.. బోధనా సిబ్బంది కొరత.. ఫలితాల్లో నానాటికీ తీసికట్టు.. ఇది నాలుగేళ్ల కిందటి మాట..

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమ హయంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మన బడి నాడు – నేడు కింద వాటి రూపురేఖలు మార్చేశారు. అన్ని వసతులూ సమకూర్చారు. ప్రమాణాల పెంపునకు పలు సంస్కరణలు అమలు చేస్తున్నారు. సిబ్బంది కొరత ఊసే లేదు. బోధన విషయంలోనూ వినూత్న మార్పులు తీసుకువచ్చారు. అందుకే నేడు ఫలితాల్లో ఈ స్కూళ్లన్నీ సగర్వంగా తలెత్తుకుంటున్నాయి. తాజాగా విడుదలైన పదో తరగతి పరీక్షల ఫలితాల్లోనూ ప్రభుత్వ హైస్కూళ్ల విద్యార్థులు ప్రతిభా కేతనం ఎగురవేశారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుని సత్తా చాటారు. సాదాసీదా జీవన పరిస్థితుల నేపథ్యం నుంచి వచ్చిన వీరందరూ మార్కుల్లో భళా అనిపించారు.



జిల్లాలో టెన్త్ పరీక్షలకు	
హాజరైన వారు:	18,936
బాలికలు:	9,402
ఉత్తీర్ణులు:	7,323
ఉత్తీర్ణత శాతం:	77.89
బాలురు:	9,534
ఉత్తీర్ణులు:	6,592
ఉత్తీర్ణత శాతం:	69.14
మొత్తం ఉత్తీర్ణులైన వారు:	13,915
జిల్లా ఉత్తీర్ణత శాతం:	73.48
ప్రథమ శ్రేణి:	10,080
ద్వితీయ శ్రేణి:	2,577
తృతీయ శ్రేణి:	1,258
గత ఏడాది ఉత్తీర్ణత శాతం:	65.83

రాయవరం: పునర్విభజన అనంతరం కొత్త జిల్లాల్లో తొలిసారి నిర్వహించిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో మన జిల్లా సత్తా చాటింది. ఉమ్మడి తూర్పు గోదావరి పరిధిలోని మూడు జిల్లాల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల విద్యాశాఖ కాకినాడ జోన్–2 పరిధిలోని ఏడు జిల్లాల్లో 2వ స్థానంలో, రాష్ట్ర స్థాయిలో 13వ స్థానంలో నిలిచింది. ఈసారి టెన్త్ ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. గత ఏడాది జిల్లా ఉత్తీర్ణత శాతం 65.83 శాతంగా ఉండగా.. ఈ ఏడాది అది 73.48 శాతానికి ఎగబాకింది.

ప్రణాళికబద్ధమైన కృషితో..

పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన వెనుక జిల్లా విద్యా శాఖ ప్రణాళికాబద్ధంగా చేసిన కృషి ఉంది. గత ఫిబ్రవరిలో జిల్లా విద్యాశాఖాధికారిగా ఎం.కమలకుమారి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పదో తరగతిలో మెరుగైన ఫలితాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టారు. వంద రోజుల ప్రణాళికను పటిష్టంగా అమలు చేశారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంల నుంచి ఆర్‌జేడీ స్థాయి వరకూ పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనపై దృష్టి కేంద్రీకరించారు. గత ఏడాది నవంబర్ 30వ తేదీ నాటికే పదో తరగతి సిలబస్ పూర్తి చేసి, ప్రతి రోజూ రివిజన్ చేపట్టారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలతో ఆర్‌జేడీ నాగమణి, డీఈఓ కమలకుమారి ఫిబ్రవరిలో సమీక్ష నిర్వహించారు. ప్రతి 15 రోజులకోసారి హెచ్‌ఎంలతో సమీక్ష నిర్వహించి, వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మార్గదర్శకత్వం చేశారు. అలాగే జిల్లా పరిషత్ తయారు చేసి, పంపిణీ చేసిన ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఇటువంటి చర్యలన్నీ మెరుగైన ఉత్తీర్ణత సాధించడానికి దోహదం చేసిందని పలువురు హెచ్‌ఎంలు భావిస్తున్నారు.

వచ్చే నెల 2 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

పరీక్షల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులకు వచ్చే నెల రెండో తేదీ నుంచి పదో తేదీ వరకూ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నారు. వీటికి హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 17వ తేదీలోగా అపరాధ రుసుం లేకుండా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించాలి. రూ.50 అపరాధ రుసుంతో ఈ నెల 18 నుంచి 22వ తేదీ వరకూ చెల్లించవచ్చు. ఈ పరీక్షల పూర్తి టైంటేబుల్ తరువాత ప్రకటిస్తారు.

రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేయాలిలా..

పదో తరగతి పరీక్షల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 68,759 మంది దరఖాస్తు చేసుకోగా, 48,321 మంది ఉత్తీర్ణులయ్యారు. 20,438 మంది పరీక్ష తప్పారు. మార్కులు తక్కువ వచ్చినట్లు అనుమానం ఉన్నవారు పునఃమూల్యాంకనం (రీవెరిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. పాసై, మార్కులు తక్కువగా వచ్చాయని భావించినా, పరీక్షల్లో ఫెయిలైనా పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందు కోసం ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. బీఎస్‌ఈ.ఏపీ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని, ఆ కాపీని, ఒరిజనల్ సీఎఫ్‌ఎంఎస్ చలానా, హెచ్‌ఎం అటెస్టేషన్ చేసిన మార్కుల జాబితా, హాల్ టికెట్ జిరాక్స్ కాపీలను ఏ4 సైజు కవరు మీద విద్యార్థి వ్యక్తిగత చిరునామా, 10/4.5 కవరు మీద పాఠశాల చిరునామా రాసి జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సమర్పించాలి. రీవెరిఫికేషన్‌కు ఆన్‌లైన్‌లో ఆయా పాఠశాల హెచ్‌ఎం లాగిన్ ద్వారా ఒక్కో సబ్జెక్టుకు రూ.1,000 చొప్పున ఫీజు చెల్లించాలి. రీకౌంటింగ్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.500 చెల్లించాలి. దరఖాస్తులను పోస్టు ద్వారా స్వీకరించరు. రీవెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న వారు రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోనవసరం లేదు.

రీవెరిఫికేషన్ అంటే పరీక్ష పేపర్లను తిరిగి మొత్తం మూల్యాంకనం చేయరు. ఇచ్చిన మార్కులను తిరిగి లెక్కిస్తారు. రాసిన సమాధానాలన్నింటికీ మార్కులు వచ్చాయో లేదో ధ్రువీకరిస్తారు. జవాబు పత్రంలో దిద్దని ప్రశ్నలుంటే దిద్ది మార్కులు వేస్తారు. అలాగే స్కానింగ్ చేసిన విద్యార్థి జవాబు పత్రాలను అందిస్తారు.

రీకౌంటింగ్ విషయంలో మార్కుల మొత్తం మరోసారి కూడుతారు. తప్పుగా కూడి ఉంటే సరి చేసి మార్కులు వేస్తారు. అంతే కానీ విద్యార్థికి పేపరు ఇవ్వరు.

ప్రైవేటుకు దీటుగా..



ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు వచ్చాయి. ఎవ్వరికీ తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. అధికార యంత్రాంగం, ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా చేపట్టిన కృషి ఉత్తమ ఫలితాల సాధనకు దోహదపడింది.

– జి.నాగమణి, టెన్త్ పరీక్షల పరిశీలకురాలు, ఆర్‌జేడీ, పాఠశాల విద్యాశాఖ, కాకినాడ

సమష్టి విజయం



పదో తరగతిలో జిల్లా మెరుగైన ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారుల సమష్టి కృషి దోహదపడింది. విద్యార్థుల సామర్థ్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ అందుకనుగుణంగా బోధన చేపట్టాం. జిల్లా ఏర్పడిన తరువాత తొలిసారి జరిగిన పరీక్షల్లో మెరుగైన ఫలితం రావడం సంతృప్తినిచ్చింది. ఈ విజయంలో భాగస్వాములైన హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు అభినందనలు.

– ఎం.కమలకుమారి, జిల్లా విద్యాశాఖాధికారి

సంతృప్తినిచ్చింది



జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు పడిన కష్టానికి మంచి ఫలితాలు వచ్చాయి. వారు ఇదే ఒరవడిని ముందు కూడా కొనసాగించాలి. వచ్చే సంవత్సరం మరింత మెరుగైన ఫలితాలు సాధించాలి.

– బి.రమణశ్రీ, జిల్లా అసిస్టెంట్ కమిషనర్, ప్రభుత్వ పరీక్షల విభాగం

దైన్యం వీడండి.. ధైర్యంగా ఉండండి

- రైతులకు మంత్రులు, అధికారుల భరోసా
- తడిసిన ధాన్యం రాశుల పరిశీలన
- మొలకెత్తిన ధాన్యం కూడా ప్రభుత్వం కొంటుందని హామీ
- అన్నదాతల హర్షం

రామచంద్రపురం రూరల్/ఉప్పలగుప్తం/అమలాపురం టౌన్/అల్లవరం: అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ఎటువంటి ఆందోళనా చెందనవసరం లేదని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర మంత్రులు, జిల్లా ఉన్నతాధికారులు భరోసా ఇచ్చారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో తడిసి, మొలకెత్తుతున్న, రంగు మారిన ధాన్యాన్ని, కొనుగోళ్లను వారు శనివారం స్థానిక అధికారులతో పరిశీలించారు. రైతులతో మాట్లాడి, వారిని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.

- ఉప్పలగుప్తం మండలం కటారివారిపేట, గొల్లవిల్లి గ్రామాల్లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్‌డీఓ బి.వసంతరాయుడు పర్యటించారు. రైతులు అధైర్యపడవద్దని, తడిసి, మొలకెత్తిన ధాన్యం కొనుగోలుకు కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని మంత్రి భరోసా ఇచ్చారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో కళ్లాల్లో ఉన్న ధాన్యాన్ని అధికారులు, సిబ్బంది సహకారంతో వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. రైతులకు అవసరమైన గోనె సంచులు, హమాలీ కూలీలు, మిల్లులకు తరలించేందుకు రవాణా సదుపాయాలను క్షేత్ర స్థాయి సిబ్బంది కల్పిస్తారని చెప్పారు. తడిసి, రంగు మారిన, మొలకలు వస్తున్న ప్రతి గింజనూ కొనుగోలు చేసేవిధంగా రైస్ మిల్లర్లకు సూచించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా స్పష్టం చేశారు. కటారివారిపేటలో ధాన్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్‌ను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ శుక్లా ముమ్మిడివరం మండలంలో కూడా పర్యటించి, ధాన్యం రాశులను పరిశీలించారు.
- మంత్రి విశ్వరూప్ అమలాపురంలో విలేకర్లతో మాట్లాడుతూ, ఎన్ని ప్రతికూల పరిస్థితులున్నా అకాల వర్షాలతో దెబ్బ తిన్న ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. బొండాల రకం ధాన్యాన్ని కూడా రూ.1,530కి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. తడిసిన, మొలకెత్తిన ధాన్యంపై ఉప్పు ద్రావణం పిచికారీకి ప్రభుత్వం ఇప్పటికే స్ప్రేయింగ్ మెషీన్లు ఉచితంగా సరఫరా చేసిందన్నారు. అకాల వర్షాలకు దెబ్బ తిన్న పంటను సంరక్షించుకునే దిశగా రైతుల కమతాల్లో ఉపాధి కూలీలతో పనులు చేయిస్తున్నారని మంత్రి తెలిపారు.
- రామచంద్రపురం మండలం చోడవరంలో రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ పర్యటించారు. వర్షాలకు తడిసిన, రైతులు ఆరబెట్టుకుంటున్న ధాన్యాన్ని, కొనుగోళ్ల తీరును పరిశీలించారు. పండించిన ధాన్యం మొలకెత్తడంతో దిగాలుగా ఉన్న రైతు బిక్కిన సీతారామ్‌తో మాట్లాడారు. దిగులు చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అప్పటికప్పుడు మండపేటలోని శ్రీనివాస ఫుడ్ ఇండస్ట్రీస్‌తో మాట్లాడి, మొలకెత్తిన ధాన్యాన్ని ట్రాక్టర్లకు ఎగుమతి చేయించి, పంపించారు. తాను, తన సోదరి కలసి 15 ఎకరాల్లో వరి సాగు చేశామని, గత నెల 28న కోతలు కోశామని, 1వ తేదీన కురిసిన వర్షంతో ధాన్యం తడిసిపోయిందని రైతు సీతారామ్ చెప్పారు. గ్రామంలోని వ్యవసాయ సిబ్బంది వెంటనే ఉప్పు ద్రావణం పిచికారీ చేశారన్నారు. అయితే మళ్లీ వర్షం కురవడంతో పంట ధాన్యం మరోసారి తడిసిపోయి, మొలకలు, వాసన రావడంతో గత్యంతరం లేక ఏదో ఒక ధరకు అమ్ముకోవాలనుకున్నానని చెప్పారు. ఈ తరుణంలో మంత్రి చూపిన చొరవ చూపి, ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయించడంపై రైతు సీతారామ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు ఇతర రైతులు కూడా రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే) ద్వారా సాయం చేస్తున్న వ్యవసాయ అధికారులకు, మంత్రి వేణుకు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.
- అల్లవరం మండలం కొమరగిరిపట్నంలో జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర పర్యటించి, తడిసి, మొలకెత్తిన ధాన్యం రాశులను పరిశీలించారు. అకాల వర్షాలకు తడిసి, మొలకెత్తిన ధాన్యాన్ని రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రానున్న రెండు రోజుల్లో తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కళ్లాల్లో ధాన్యం లేకుండా శరవేగంగా కొనుగోళ్లు నిర్వహించి, మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క రైతూ నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉందన్నారు. ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీలతో మాట్లాడి లారీలు, ట్రాక్టర్లతో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యం తూకాలకు కూలీలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అల్లవరం మండలంలో 89 టన్నుల మొలకెత్తిన ధాన్యాన్ని మండపేట అరవిందా ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్‌మిల్లుకు తరలించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో వరి కోతలు వాయిదా వేసుకోవాలని రైతులకు జేసీ ధ్యానచంద్ర సూచించారు.



చోడవరంలో ట్రాక్టరుకు ధాన్యం లోడ్ చేయించి రైతుకు ధైర్యం చెబుతున్న మంత్రి వేణు



ఉప్పలగుప్తంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా



కొమరగిరిపట్నంలో మొలకెత్తిన ధాన్యం పట్టుబడిని పరిశీలిస్తున్న జేసీ ధ్యానచంద్ర

వాడపల్లి.. భక్తజనవాహిని

- వేంకటేశ్వరస్వామి సన్నిధికి పోటెత్తిన భక్తులు
- రూ.19.57 లక్షల ఆదాయం



వాడపల్లి ఆలయంలో భక్తజన కోలాహలం

ఆత్రేయపురం: శ్రీ, భూ సమేతుడై శ్రీ వేంకటేశ్వర స్వామి స్వయంభువుగా వెలసిన వాడపల్లి దివ్యక్షేత్రం శనివారం భక్తజనవాహినిగా మారింది. స్వామివారికి ప్రీతికరమైన రోజు కావడంతో వేలాదిగా భక్తులు ఈ క్షేత్రానికి తరలివచ్చారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని పలు గ్రామాలు, పట్టణాల నుంచి సుమారు 40 వేల మంది భక్తులు ఇక్కడకు తరలివచ్చారు. ఏడు శనివారాల నోము చేపట్టిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. గోవిందా.. గోవింద.. అని నినదిస్తూ భక్తి పారవశ్యంతో స్వామివారికి ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామి వారిని మామిడి కాయలు, పరిమళాలు వెదజల్లే పూలమాలలతో మరింత అందంగా అలంకరించారు. వివిధ సేవలు, పూజా కార్యక్రమాలను అర్చకులు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయం, ఇతర విరాళాల రూపంలో స్వామి వారికి రూ.19,57,046 ఆదాయం సమకూరిందని ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 70133 34629 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
రామచంద్రాపురం	రూ. 570/-	గన్నవరం	రూ. 580/-
మండపేట	రూ. 600/-	కొత్తపేట	రూ. 880/-
అమలాపురం	రూ. 1,025/-	ముమ్మిడివరం	రూ. 635/-
రాజోలు	రూ. 530/-		

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

వైభవంగా సత్యదేవుని శ్రీపుష్పయాగం


ఊయలలో పవళించిన స్వామి, అమ్మవార్లకు పండితుల ప్రత్యేక పూజలు


కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులు


సత్యదేవుడు, అమ్మవార్లకు శ్రీపుష్పయాగ మహోత్సవం నిర్వహిస్తున్న పండితులు

- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- రత్నగిరిపై ముగిసిన కల్యాణోత్సవాలు

అన్నవరం: వార్షిక దివ్యకల్యాణ మహోత్సవాల్లో చివరి రోజైన శనివారం రాత్రి సత్యదేవుడు, అనంతలక్ష్మీ సత్యవతీదేవి అమ్మవార్ల శ్రీపుష్పయాగం వైభవంగా జరిగింది. వార్షిక కల్యాణ మండపంలో జరిగిన ఈ ఉత్సవాన్ని వేలాదిగా భక్తులు తిలకించి, తన్మయుల య్యారు. పెళ్లి పెద్దలు సీతారాములు వెంట రాగా, నవ దంపతులుగా కొలువుదీరిన సత్యదేవుడు, అమ్మవా ర్లను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసిన కల్యాణ మండపానికి రాత్రి 7 గంటలకు ఊరేగింపుగా తీసుకు వచ్చారు. వెండి సింహాసనంపై స్వామి, అమ్మవార్లను, పక్కనే మరో ఆసనంపై సీతారాములను వేంచేయిం చి, ప్రత్యేక పూజలు చేశారు. 7.30 గంటలకు పం డితులు శ్రీపుష్పయాగోత్సవం ప్రారంభించారు. విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం అనంతరం, గర్భాదాన కార్యక్రమానికి సంబంధించిన పూజలు నిర్వహించారు. సత్యదేవుడు, అమ్మవార్లకు దేవస్థానం చైర్మన్ ఐవీ రోహిత్, ఎస్ఎస్ చంద్రశేఖర్ అజాద్, అసి స్టెంట్ కమిషనర్ రమేష్‌బాబు నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం పండితులు ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం సర్వాంగ సుందరంగా అలంకరించిన ఊయలపై విష్ణుమూర్తి, లక్ష్మీదేవి అలం కరణలో దర్శనమిచ్చిన సత్యదేవుడు, అమ్మవార్లను 12 రకాల పుష్పాలతో పూజించారు. తొమ్మిది రకాల పిండి వంటలు నివేదించారు. అనంతరం పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామి, అమ్మవార్లు శయ నించిన ఊయలను మూడు పర్యాయాలు ఊపారు. ఊయలకు ఎదురుగా ఉంచిన అద్దంలో స్వామి, అమ్మ వార్ల ప్రతిబింబాలను భక్తులు తిలకించి పులకించారు. వేద పండితుల దంపతులకు, చైర్మన్ రోహిత్, ఈఓ అజాద్, ఏసీ రమేష్‌బాబు దంపతులకు దంపత తాం బూలాలు, ప్రసాదాలను బహూకరించారు. కార్యక్ర మానికి వేలాదిగా తరలి వచ్చిన మహిళలందరికీ రవికెల వస్త్రాలు, భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. శ్రీపుష్పయాగం సందర్భంగా కల్యాణ మండ పాన్ని రంగురంగుల పూలమాలలతో సర్వాంగసుంద రంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తుల సమక్షంలో రెండేళ్ల అనంతరం వైభవంగా జరిగిన స్వామివారి దివ్యకల్యాణ మహోత్సవాలు ఘనంగా ముగిశాయి.

పంచారామ క్షేత్రంలో హైకోర్టు జడ్జి పూజలు


సామర్లకోటలో న్యాయమూర్తి దంపతులను ఆశీర్వదిస్తున్న పండితులు

సామర్లకోట/పిఠాపురం: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.మల్లికార్జునరావు దంపతులు శనివారం జిల్లాలోని పలు ఆలయాలను సం దర్శించారు. సామర్లకోట పంచారామ క్షేత్రంలో కొలువుదీరిన బాలాత్రిపుర సుందరి సమేత కుమారారామ భీమేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. కాలభైరవస్వామి, ధ్వజస్తంభం, పెద్ద నంది, మూలవిరాట్, ఉపాల యాలను దర్శించుకున్నారు. వారికి ఈఓ డి.నా గమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం వారిని పండితులు ఆశీర్వదించారు. ప్రసాదం, స్వామి వారి ఫొటోను ఈఓ అందజేశారు. పిఠాపురం పాదగయ క్షేత్రాన్ని కూడా జస్టిస్ మల్లికార్జు నరావు దంపతులు దర్శించుకున్నారు. కుక్కుటే శ్వరస్వామిని, రాజరాజేశ్వరిదేవిని, పురుహూ తికా అమ్మవారిని, దత్తాత్రేయ స్వామిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ ఆగంటి ప్రభాకర రావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈఓ వి.శ్రీనివాస్ స్వామివారి ప్రసాదాలు అం దజేశారు. అర్చకులు ఆశీర్వదించారు.

అమ్మానాన్న మందలించారని ఆత్మహత్య

కాకినాడ: తల్లిదండ్రులు మందలించారన్న మనస్తా పంతో ఓ యువకుడు శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంద్రపాలెం ఎస్సై నాగరాజు కథనం ప్రకారం.. చీడిగ గ్రామానికి చెందిన దూపల్లి స్టాలిన్ (20) నర్సింగ్ కోర్సు చదివి, ఇంటి వద్ద ఖాళీగా ఉం టున్నాడు. ఏదైనా ఉద్యోగం చేసుకోవాలని అతడిని తల్లిదండ్రులు మందలించారు. దీంతో మనస్తా పానికి గురైన స్టాలిన్ ఇంట్లో ఉన్న వార్నిష్ తాగాడు. గమనించిన తల్లిదండ్రులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. తల్లి జ్యోతి కుమారి ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

కరప: నడకుదురు గ్రామంలో రోడ్డు దాటుతున్న ఓ వ్యక్తి ఆర్టీసీ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతి చెం దా డు. కరప ఎస్సై నౌడు రామకృష్ణ కథనం ప్రకా రం.. కా జులూరు మండలం తణుకువాడకి చెందిన రాచపల్లి నాగేశ్వరరావు (40) కూలి పనులు, దుస్తులు ఇస్త్రీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఒంటరివాడైన అత డు నడకుదురులోని తన సోదరి యండమూరి మణి ఇంటి వద్ద ఉంటున్నాడు. శుక్రవారం రాత్రి నడకుదురులో రోడ్డు దాటుతున్న నాగేశ్వరరావును రామచంద్రపురం వైపు నుంచి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ గరుడ బస్సు ఢీకొంది. మృ తుని సోదరి మణి ఫిర్యాదు మేరకు కరప పోలీ సులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

రావులపాలెం: స్థానిక అంకాలమ్మ పుంత రోడ్డు లోని నక్షత్ర స్కూల్ సమీపాన అరటి తోటలో గుర్తు తెలియని వ్యక్తి మృతి (50) చెందాడు. దీనిపై శని వారం రాత్రి అందిన సమాచారం మేరకు ఎస్సై వెం కట రమణ సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదే హాన్ని కొత్తపేట ఏరియా ఆస్పత్రి మార్చురీకి తర లించారు. మృతదేహంపై బిస్కట్ కలర్ హాఫ్ హ్యాం డ్స్ చారల చొక్కా, నలుపు రంగుపై తెలుపు పూల డిజైన్ ఉన్న లుంగీ ఉన్నాయని తెలిపారు. మెడలో నలుపు రంగు తాడు, ఎడమ కాలుకు బ్రౌన్ కలర్ తాడు, గెడ్డం గుర్తులు ఉన్నాయన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు తమకు నేరుగా లేదా 08855-255333 (స్టేషన్), 94407 96567 (ఎస్సై) నంబర్లకు తెలియజేయాలని ఎస్సై కోరారు.

సంఘకాపరి మరియు సెక్సటన్ కావలెను
అన్నవరం రైల్వేస్టేషన్ రోడ్డులో గల సెంటినరి కెనడియన్ బాప్టిస్టు ఆలయము నందు సంఘకాపరిగా పనిచేయుటకు B.D. మరియు M.Th హైదరాబాదు A.C.T.C. నందు శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన సంఘకాపరి కావలెను. (వయస్సు 45 సం॥లు పైబడి ఉండవలెను) మరియు ఆలయము నందు పనిచేయుటకు దేవుని యందు విశ్వాసము కలిగిన మంచి కుటుంబం కావలెను
99129 25708 89195 67763

NOTICE

This is to inform public and all concerned that our client M/s. Poul Raju International Pvt. Ltd., having Regd. Office at Yeleswaram, Kakinada District, rep. by its Chairman, Sri Kondru Poul Raju, S/o. Kondru Mahalaxmi, has entered into agreement for sale, agreeing to purchase all that immovable property, being land described in the schedule below from Sarvasri (1) Yerupalli Satyam, S/o. Chinnayya; (2) Yerupalli Seetarama Raju, S/o. Chinnayya; (3) Remella Venkata Narayanam, S/o. Venu Gopala Rao; (4) Smt. Remella Kasturi; (5) Sri Remella Satish; (6) Smt. Remella Subhasree; (7) Smt. Damera Sudha; (8) Smt. Kotagiri Shammi; (9) Sri Vatchavayi Kumara Venkata Krishna Varma; (10) Dalla Praveen Semaraju and (11) Vatchavayi Seetharama Raju, all of Kakinada (hereinafter referred to as 'vendors') who represented and claimed as lawful owners and lawful occupants of the schedule land, with marketable title thereto and that our client believing such representation has paid part of the agreed sale consideration to the 'Vendors'.

Our client and the said vendors propose to complete the sale in accordance with law, bonafide maintaining that the vendors are in lawful occupation of the schedule land and they have marketable title to sell the same and it is unencumbered and that their such claim of ownership and possession are vouchsafed by entries in records maintained by Kakinada Municipal Corporation and all Government agencies, besides registered sale deed/s, partition deed/s.

This is therefore to request, if any person/s or institution/s has any claim or encumbrance in respect of/over schedule property or any portion thereof to inform us of the same in writing along with notarized true copies of document/s substantiating such claim, within one week hereof, by delivering them at the address noted below.

If no claim/objection as requested is delivered within the time stipulated, please believe that our client and his vendors shall proceed to complete the sale, and such transaction would be a bonafide transaction completed in good faith believing that such transaction would be valid and effective as not objected to.

SCHEDULE

All that zeroyati dry land admeasuring more or less Ac. 10.36 cents in T.S.No.1989 - Ward No. 11 - Block No. 16 (old block) of Dummalapeta area, within limits of Kakinada Municipal Corporation, Kakinada Urban Mandal, Kakinada District (formerly East Godavari District), Kakinada Sub Registry bounded and butted on:

East : Land of Ravindra Solvency Godowns
South : Beach Road
West : Land of Ruchi Oil Mills Factory and Venkata Adi Lakshmi
North : Railway Track

Rajahmundry,
Date: 06.05.2023
Cell: 90326 11829

Madduri Siva Subba Rao,
Madduri Siva Rama Sashi Bhushan
Advocates, Door No. 46-11-34,
Danavaipeta, Rajahmundry - 533 103

గుడులు, ఇళ్లే టార్గెట్

- 60 ఏళ్లుగా దొంగతనాల్లో ఆరితేరిపోయాడు
- చివరకు పోలీసులకు చిక్కాడు
- అతడిపై రెండు జిల్లాల్లో 23 కేసులు
- రూ.47.18 లక్షల సొత్తు స్వాధీనం


స్వాధీనం సొత్తును పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీధర్

అమలాపురం రూరల్: దేవాలయాలు, ఇళ్లే అతడి టార్గెట్.. ఆరు దశాబ్దాలుగా దొంగతనాల్లో ఆరితే రిపోయాడు.. తాళం వేసి ఉన్న ఇంటిని చూసి, ప్లాన్ వేశాడంటే చోరీ చేశాడన్నమాటే.. పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో ఏకంగా 23 చోరీ కేసుల్లో నిందితుడు. అటువంటి 'చేయి తిరిగిన' అంతర్ జిల్లాల దొంగ ఎట్టకేలకు మలికిపురం పోలీసులకు పట్టుబడ్డాడు. జిల్లా ఎస్పీ కార్యాల యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కొత్తపేట డీఎస్పీ కేవీ రమణ ఈ వివరాలు వెల్లడించారు. పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసరం మండలం బొబ్బనపల్లికి చెందిన కట్టా సుబ్బారావు 60 సంవత్సరాలుగా ఇళ్లు, ఆల యాల తాళాలు, గెడలు బద్దలుగొట్టి దొంగతనా లకు పాల్పడుతున్నాడు. పలు కేసులలో జైలుపా లయ్యాడు. బయటకు వచ్చిన తరువాత చెడు వ్యసనాలతో మళ్లీ చోరీల బాట పడుతున్నాడు. గతంలో జరిగిన చోరీలకు సంబంధించి పశ్చిమ గోదావరి జిల్లా పోలీసులు సుబ్బారావును 'మోస్ట్ వాంటెడ్'గా ప్రకటించారు. దీంతో అతడు తన స్థావరాన్ని కోనసీమకు మార్చి, పలు దొంగతనా లకు పాల్పడ్డాడు. ఇతడిపై మలికిపురంలో 3, సఖినేటిపల్లి 7, వీరవాసరం 6, పాలకొల్లు టౌన్ 1, రూరల్ 1, పాలకోడేరు 3, యలమంచిలి పోలీస్ స్టేషన్‌లో 2 చొప్పున కేసులున్నాయి. జిల్లాలో జరిగిన చోరీ కేసుల విచారణలో భాగం గా సుబ్బారావుపై పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో సుబ్బారావు కదలికలపై జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు రాజోలు సీఐ శేఖర్‌బాబు, సెంట్రల్ క్రైం స్టేషన్ సిబ్బంది మలికి పురం పోలీసులు నిఘా పెట్టారు. దిండి వద్ద 216 జాతీయ రహదారిపై అతడిని అరెస్టు చేసి, రూ.47.18 లక్షల విలువైన 622 గ్రాముల బం గారు ఆభరణాలను, 14.90 కిలోల వెండి వస్తు వులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని చాక చక్యంగా అరెస్టు చేసి, భారీగా సొత్తు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన రాజోలు సీఐ శేఖర్‌బాబు, క్రైం సీఐ గోవిందరాజు, స్పెషల్ బ్రాంచి సీఐ కె.రజనీకుమార్, ఎస్సైలు రాము, సురేష్, భీమవరం సీఐలు, ఎస్సైలు, క్రైం పార్టీ ఏఎస్సై అయితాబత్తుల బాలకృష్ణ, కానిస్టేబుళ్లను ఎస్పీ శ్రీధర్, డీఎస్పీ రమణ అభినందించారు.

మృత్యువులోనూ వీడని మిత్రబంధం

- చీకటిలో కానరాని ఆవు
- దానిని బైక్‌తో ఢీకొని ఇద్దరి మృతి


మృతులు షేక్ సుల్తాన్ సాహెబ్, రమేష్ (పాత చిత్రాలు)

కరప: ఒకే మాట.. ఒకే బాటగా నడయాడిన ఆ మిత్రులిద్దరూ.. మృత్యుతీరాలకు కూడా కలిసే చేరు కున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. కరప పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. పెను గుదురు గ్రామానికి చెందిన పెచ్చేటి రమేష్ (23), షేక్ సుల్తాన్ సాహెబ్ (21), అనసూరి దుర్గాప్రసాద్ అదే గ్రామంలోని చేపల చెరువుల వద్ద పని చేస్తూం టారు. నిరుపేద కుటుంబీకులైన ఈ ముగ్గురు స్నేహితులూ శుక్రవారం రాత్రి మోటార్ సైకిల్‌పై కాకినాడ నుంచి తిరిగి వస్తున్నారు. నడకుదురు గ్రామంలోని గురజనాపల్లి సెంటర్ వద్దకు వచ్చేస రికి చీకటిలో ఉన్న రావు కనిపించక దానిని ఢీకొని బోల్తా పడ్డారు. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన దుర్గాప్రసాద్ బైక్ పైనుంచి దూకేయడంతో స్వల్పగాయాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదం లో రమేష్, సుల్తాన్ సాహెబ్‌లు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. కరప పోలీసులు వెం టనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహా లను పోస్టుమార్టం కోసం కాకినాడ జీజీహెచ్‌కు తర లించారు. గాయపడిన దుర్గాప్రసాద్ కూడా జీజీహె చ్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కరప పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై నౌడు రామకృష్ణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెనుగుదురులో విషాద ఛాయలు

ప్రమాదంలో స్నేహితులిద్దరూ ఒకేసారి మరణించ డంతో పెనుగుదురు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మేకల పెంపకంతో జీవనం సాగి స్తున్న షేక్ అమీర్, దాదమ్మల ఏకైక కుమారుడు సుల్తాన్ సాహెబ్. అతడి మృతితో ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అలాగే రమేష్ మృతితో తల్లి సుబ్బలక్ష్మి, దివ్యాంగుడైన తండ్రి నాగేశ్వరరావులు తమను ఒంటరివాళ్లను చేసి వెళ్లి పోయావా అంటూ బోరున రోదిస్తున్నారు. కుటుం బానికి ఆసరాగా నిలుస్తారనుకుంటే చివరకు తమకు కడుపు కోత మిగిలిందని కన్నీరు పెట్టుకుం టున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Veda Educational Consultancy For all UG/PG/Ph.D Admissions, Certificates, Transcripts in Central / State / Deemed Universities & Colleges. ✆ : 93475 62708 [R-1774]

■ ఇంగ్లీష్, హిందీ, తెలుగు, మేథ్స్, సైన్స్, వేదిక్ మ్యాథ్స్, క్యూబ్, డ్రాయింగ్, సి, జావా, పైథాన్, వెబ్‌డిజైనింగ్, 1-10th, డిప్లమో, బి.టెక్, ట్యూషన్స్, బి.టెక్ అకాడమీ, రాజమండ్రి. ✆ : 92472 46181 [R-992]

DISTANCE EDUCATION

■ టెన్త్, ఇంటర్ పస్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, BLi.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 81799 52043, 98495 82043 [V-1859]

Real Estate

మామిడి తోట అమ్మకం

■ కత్తిపూడి మెయిన్ రోడ్డుకి చేర్చి ఉన్న 15 ఎకరాల మామిడి తోట అమ్మక మునకు కలదు. ఫోన్: 99490 10829 [V-1818]

FACTORY FOR SALE

■ హనుమాన్‌జంక్షన్‌లో మంచి రన్నింగ్ కండిష న్‌లో ఉన్న ఓవెన్ బ్యాగ్స్, నాన్ ఓవెన్ బ్యాగ్స్ మాస్కులు తయారుచేయు కంపెనీ అమ్మకము / లీజు కలదు. ✆ 62812 83808, 81433 64567 [B-081]

GODOWN FOR SALE

■ కాకినాడ, వాకలపూడి సినిమాహాలు దగ్గరలో 30 సెంట్లు సుమారు (1450 చ॥గ॥లు) స్థలం లో 8,000 చ॥అ॥ కాంక్రీటు ఫ్లోరింగ్‌తో గొడౌన్ మొత్తం (లేదా) విడిగా అమ్మకం. 2000 చ॥అ॥లు x 4 భాగాలుగా ఒక్కొక్క భాగం 360 చ॥గ॥/2000 చ॥అ॥ సుమారు అద్దె 40,000/- రెంట్ నెలకు వస్తుంది. ✆ : 99493 43008 [R-36]

రొయ్యల చెరువు అమ్మకం

■ కాకినాడ వద్ద కరప సమీపంలో అరట్లకట్ట గ్రామంలో రోడ్డు పాయింట్‌లో మెయిన్‌రోడ్డుకి చేర్చి ఉన్న 7.1/2 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకమునకు కలదు. ఫోన్: 99490 10829 [V-1817]

■ తుని దగ్గర 9 ఎకరాల రొయ్యల చెరువులు అమ్మకానికి కలవు. సంప్రదించండి: 83090 70869 [P-1233076]

COMMERCIAL

■ 2 Acres Industrial Land For Lease with 12000 sqft shed, 80 hp power suitable for factory or godown at Yeleswaram, kakinada dist 7396443322 [HA-00890]

indraprastha
33 Lakhs onwards
2BHK With (1000 sft)
Ready to Move in
E/W ఫేసింగ్ గల డీలక్స్ ఫ్లాట్స్
వాకలపూడి మెయిన్‌రోడ్ కాకినాడ (80 Feet)
94921 41942
98491 51412

FLAT FOR SALE

■ నిడదవోలు ABS టౌన్ హాల్ దగ్గర, అబ్రహం పొండ్రి వీధి & సంతమార్కెట్ మొదటి వీధిలో కొత్తగా నిర్మిస్తున్న SNJ Delight అపార్ట్మెంట్‌లో 2 BHK & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ అమ్మకము. ✆ : 92466 56748 [R-5785]

■ రాజమండ్రి జె.ఎన్.రోడ్డు AKC కాలేజ్ రోడ్‌లో సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న కొత్త అపార్ట్‌మెంట్‌లో 3000 Sft, E/F, 4 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకమునకు కలదు. సంప్ర : 98482 72317 [V-1853]

■ కాకినాడ గాంధీనగర్ పార్క్ ఎదురుగా 2BHK, లగ్జరీ ఫ్లాట్ 800 Sft, (40 UDS), మార్బుల్ ఫ్లోరింగ్, W/F తూర్పు వైపు నడక, గ్రౌండ్ ఫ్లోర్, లిఫ్ట్, కార్ పార్కింగ్, ఫర్నిషెడ్ సీలింగ్, కబోర్డ్స్ సౌకర్యాలతో అమ్మబడును. ఫోన్: 91773 97789 [V-1869]

■ కాకినాడ సుర్యనారాయణ పురము లో బుర్రావారి వీధిలో 2 బెడ్ /సింగిల్ బెడ్ రూమ్స్ టేర్రస్ పోర్షన్ 1బెడ్ పోర్షన్ ఫ్లాట్స్ అమ్మకానికి కలవు.సంప్ర, 9948289088 . [C-1161221]

■ 3BHK, 1675Sft. గ్రౌండ్ ఫ్లోర్, ఈస్ట్ ఫేసింగ్ అమ్మకానికి కలదు. OPP గాంధీ పార్క్, గోదావరి స్కానింగ్ ప్రక్కన దానవాయిపేట, రాజమండ్రి. (నో బ్రోకర్స్) ఫోన్: 9949647969 [H-781584]

■ 2 & 3 BHK Luxury Flats with quality construction with all facilities at reasonable price in Katari Residency, Back side of TTD Function Hall, Pindiproluvari Street, Balajicheruvu Centre, kakinada. ✆ : 98480 47799 [R-35]

HOUSE FOR SALE

■ కొంతమూరు, DTCP లేఅవుట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా గల తూర్పు ఫేసింగ్ 3 B/R ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ 2 అమ్మబడును. ఇవేకాక మా వద్ద ఉన్న స్థలములలో బిల్డింగ్ నూతనంగా నిర్మించి అమ్మబడును. సెల్: 9849664843, 9963999537. [C-784728]

■ మండపేటలో గల రెండు అంతస్తుల మేడ అమ్మబడును, విస్తీర్ణం 180 గజాలు. సంప్రదించవలసిన నంబరు 8886963636 H [HA-01277]

BUILDING CONSTRUCTION

■ మేము పల్లపు ప్రాంతాలలోని ఇళ్లను పైకి ఎత్తుతాము, తరలిస్తాము. సంప్రదించండి. ఫోన్ : 9380602669, 7904867117 [H-1069594]

LAND FOR SALE

■ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో కె.జగన్నాథపురం గ్రామమునందు 20 ఎకరముల కొబ్బరితోట అమ్మబడును. ✆ : 90305 46050 [R-1180802]

■ అన్నవరంకు 7 కి.మీ. దూరంలో 30 ఎకరాలు, 3 సంవత్సరాల పామోయిల్ తోట, 4 బోర్లు, రోడ్ పాయింట్స్‌తో అమ్మక మునకు కలదు. ఫోన్: 99490 10829 [V-1816]

■ 22 లక్షలకే, ఎకరం పొలం అమ్మకమునకు కలదు. టి.నర్సాపురం గ్రామ పంచాయతీ పరిధిలో రహదారి బోరు సౌకర్యం గల 1 ఎకరం పొలం అమ్మబడును. సంప్ర॥ 9959478518. [C-784713]

■ తూ.గో. జిల్లా, సఖినేటిపల్లి మండలం, మోరిపొడు గ్రామం నందు రోడ్డుకి ఆనుకొని ఉన్న 54 సెంట్ల భూమిలో ఇల్లు మరియు చెరువు అమ్మబడును. ఫోన్ : 9440100538 [HA-057]

SITE FOR SALE

■ పిఠాపురం అగ్రహారంలోని అనఘా దత్తక్షేత్రం దగ్గర 14 సెంట్లు మరియు 10 సెంట్లు కమర్షియల్ ఇండ్ల స్థలములు అమ్మకమునకు కలవు. ✆ : 9866936932, 83419 16804 [R-1771]

RENT

■ కాకినాడ భానుగుడి దగ్గర రైల్వేస్టేషన్ రోడ్డు, శ్రీరామ్‌నగర్‌లో ABC అపార్ట్‌మెంటు ప్రక్కన డోర్ నెం.1/22/14/2 లో 1 BHK అద్దెకు కలదు. ✆ : 94411 38688 [R-1790]

LEASE

■ పిఠాపురం మండలం పి.దొంతమూరు గ్రామంలో తారురోడ్డు ప్రక్కన అన్నిరకముల పంటలు పండే 12 ఎకరాల పంట భూమి బోరుతో సహా లీజుకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ : 83419 16804 [R-1772]

■ Fully Furnished Restaurant (2000 Sq.Feet) for Lease with wide parking ARUNA PALACE (Service Apartments) (Function Hall) Opp. Mahakaleswara Temple, ISKON Road, Rajamahendravaram. ✆ : 98491 23555 [R-5803]

PLOT FOR SALE

■ రాజమండ్రి, పిట్టలవాని చెరువు వెనుక సింహాద్రి లేఅవుట్ నందు (DTCP అప్రూవ్డ్ లేఅవుట్) నార్త్ వెస్ట్ కార్నర్ బిట్ 506 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 75697 55557 [R-5832]

■ కాకినాడ మధురానగర్ గోకులం దగ్గరలో 180 E నడకుదురు పెట్రోల్ బంకు ఎదురు రోడ్డులో DTCP లేఅవుట్ 205 W చదిగ గుడాలసత్రం 123 N సైట్స్ అమ్మబడును. 9848532848. [C-784798]

■ RJY ఎయిర్‌పోర్ట్ రోడ్ బూరుగుపూడి దగ్గరలో సెంటు 2,49,999/-లకే స్పాట్ రిజి. నో మీడియేటర్స్. ✆ : 99088 33179 P[R-5842]

■ రాజమండ్రి దివాన్ చెరువు హైవేకి దగ్గర్లో 250 చ॥గ॥లు దక్షిణ ఫేసింగ్ స్థలం అమ్మబడును. Contact: 9290022289, 8885559808 [C-784724]

■ విశాఖపట్నం - భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయాన్ని అనుసంధానిస్తూ నూతనంగా నిర్మితం కాబోతున్న ఆరు వరుసల జాతీయ రహదారిని ఆనుకుని ప్రభుత్వ అన్ని అనుమతులతో లే అవుట్లలోని ప్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రదించగలరు. ✆ : +91 97031 87921 [R-1154778]

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్లు భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్‌రిజి॥ 10 సం॥ తరు వాత అధికఫలసాయం. మీపిల్లల భవిష్యత్తుకు లాభ దాయకమైన పెట్టుబడి, భవిష్యత్ ఆర్థికఅవసరాలకు భరోసాఎర్రచందనం సాగుఒక్కటేమార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2343]

TO-LET

■ కాకినాడ, మధురానగర్ ప్రకాశం స్కూల్ దగ్గర ఇండివిడ్యువల్ బిల్డింగ్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో 2 BHK + పూజా రూమ్ (1600 Sft.)కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ : 77022 78961 [R-28]

■ రాజమండ్రి తాడితోట వద్ద E/F (30x45) 1500 Sft. - 1st Floor, & 1500 Sft. 2nd Floor బిల్డింగ్ బ్యాంక్స్, ఆఫీస్, షోరూమ్స్‌కు అద్దెకు కలదు. ✆ : 95736 79477, 99895 66967 [R-5808]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5839]

BUSINESS OFFER

■ అద్భుతమైన బిజినెస్ అవకాశం. స్మార్ట్ వర్క్ (పార్ట్ / ఫుల్ టైమ్) అధిక ఆదాయం సంపాదించుకునే అవకాశం. ఆసక్తి గలవారు సంప్ర : 97034 16696, 72880 17456 [V-5905]

■ అద్భుత వ్యాపార అవకాశం! గ్యాస్ ప్రమాదా లను అరికట్టే సేఫ్టీ డివైస్ ప్రమోట్ చేస్తూ రో॥ 5000/- వరకు సంపాదించే అవకాశం, ఏరియా వైజ్ ఫ్రాంఛైజీలకై సంప్ర: 9100532959 [H-797452]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

Wanted

■ Wanted Teachers to teach Hindi, English, Biology teachers for High School. Marshall High School, Madhavapatnam. ✆ : 91824 07678, 99637 43032 [R-32]

■ 1.Auto Cad వచ్చిన Civil Engineer M/F, 2.Telugu Writing వచ్చిన M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ : 95428 89329, 91755 96666 [R-5838]

■ కాకినాడలో శారీస్ షోరూమ్‌లో సేల్స్ చేయుటకు 1 నుండి 3 సం॥లు అనుభవం కల్గిన 25 నుండి 35 సం॥ల మధ్యగల యువతీ యువకులు కావలెను. ✆ : 94414 63315 [R-16]

■ రాజమండ్రి తిలక్‌రోడ్‌లో వున్న అను ఇంటీరియర్స్ & ఫర్నిషింగ్ షోరూమ్ నందు పనిచేయుటకు Helpers & Marketing Executives కావలెను. సంప్ర॥ 98492 59177 [R-1188094]

■ స్టేట్ బ్యాంక్ లైఫ్ రాజమండ్రిలో అడ్వైజర్ల నియామకం. అర్హత : 10th వయస్సు 30 ఆపైన. ఆసక్తి గల అభ్యర్థులు సంప్ర॥ రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, పోస్టల్ మరియు రియల్ ఎస్టేట్ ఏజెంట్స్‌కు ప్రాధాన్యత. ✆ 96423 88899 [R-933]

■ కాకినాడ విద్యుత్‌నగర్, కార్ వాష్ లో పని చేయుటకు బాయ్స్ / సూపర్ వైజర్స్ కావలెను. సంప్ర॥ ✆ : 73823 87777 [R-1777]

■ రాజమండ్రి, కాకినాడ నందు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ మరియు దివాన్‌చెరువు నందు 8 గం॥ డ్యూటీ. సంప్ర॥ 73374 34 569, 8977 636 999 [R-4623]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1190683]

■ ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుట కు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786225]

■ హైదరాబాద్, హోటల్లో క్లీనింగ్/సర్వీస్/ కిచెన్‌లో చేయుటకు బాదరబందీలేని 25-40 సం.లోపు ఆడ & మగ వారు కావలెను. జీ: 12 వేలు+భోజనం+వసతి. సంప్ర: 7702348888 [HA-13750]

■ పైడా కాలేజీలో పనిచేయుటకు Tele-Callers, Student Counsellors కావలెను. జీతం:10000-15000. వివరాలకు ఫోన్ నెం. 7382315999, 7382456539 [HA-1145]

■ సర్పవరం ఆటోనగర్ డోర్లు తయారీ కంపెనీ నందు పని చేయుటకు లేడీ హెల్పర్లు కావలెను. సంప్ర॥ Ph: 88826 56789 [B-59]

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ 24 గం॥లు వృద్ధులను పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకోవడానికి ఇంటి/వంట పనికి ఆడ/మగ వారు కావలెను. జీ: 16,000/- ఫ్రీ వసతి+ భోజనం. ఫోన్: 8885115277, 8520821099 [H-796894]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ స్టే డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1165937]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]

■ ప్రభుత్వ పాఠశాల, ఇంటర్ కాలేజ్, గురుకుల పాఠశాలల్లో Outsourcing పద్ధతిన పనిచేయుటకు ఫ్యాకల్టీ కావలెను.జీతం: 20వేలు, ✆ 82977 97197. [T-4262]

■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-143]

■ శ్రీసాయిరాం హోంకేర్ Hydలో శ్రీమంతుల ఇండ్ల లో ఇంటిపని, వంటపని, వృద్ధులను, చిన్న పిల్లలను చూసుకొనుటకు స్త్రీ/పు కావలెను. ఏజెంట్ 7000/- జీతం:18000, Ph: 9666001826, 9666001827 [H-781421]

■ Wanted Teachers I to X (E.M) LKG to 5th: Mother Teacher & 6th to 10th : English, Social, Hindi. To Work at V.J.H.School, Nadakuduru. Cont: 98485 32277. [R-33]

■ హృదయాలయం మానసిక దివ్యాంగుల ఆశ్రమం తూర్పుగోదావరి, నిడదవోలు, శంకరాపురంలో జీతం కు పనిచేయుట సేవభావంగల వంట చేయువారు, సహాయకులు, వార్డెన్లు, ఆయాలు, డ్రైవర్, కార్డినేటర్ కావలెను. సంప్రదించండి: 94409 42148, 6281704979 [P-201]

■ Reputed Transport Organisation Required Automobiles Mechanics, Engineers and Assistant Technicians. 5-10yrs Exp., Attractive Salary. Work at Vizag Ph : 8897988869 [HA-13752]

■ ఆపరేషన్ థియేటర్‌లో పనిచేయుటకు GNM / ANM Sisters కావలెను, అనుభవం, అర్హతను బట్టి 10,000 / ఆపైన జీతం ఇవ్వ బడును. సంప్ర॥ యూనివర్సల్ ఉమెన్స్ కేర్, దానవాయిపేట, రాజమండ్రి. ✆ 91213 79292 [OA-840]

■ పైడా కాలేజీ, కాకినాడ నందు పనిచే యుటకు బస్ ఇంచార్జి కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును వివరాలకు ఫోన్ నెం.: 9848192527, 8331040530 [HA-1221]

■ GNM / ANM Sisters ప్రముఖ గైనకాలజీ హాస్పిటల్ పనిచేయుటకు కావలెను. ఆపరేషన్ థియేటర్‌లో పనిచేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర॥ భాను గుడి సెంటర్, కాకినాడ ✆ 91213 79292 [OA-839]

■ ఆఫీస్ ఇన్‌ఛార్జ్ - జీతం: రూ. 15,000/- నుండి రూ.20,000/- వరకు. కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి అనుభవం ఉన్న పురుష అభ్యర్థులు మాత్రమే సంప్రదించండి: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. ✆ :73966 14017. [R-13]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు
సాక్షి క్లాసిఫైడ్స్
నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra
రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140,
అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట: సెల్: 99516 02941, 08855-233559,
రామచంద్రపురం: సెల్: 99516 02936
సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010